



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం, సెప్టెంబరు 9, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-



## బిజెపి ఉపాధ్యక్షులుగా 8మందికి ఛాన్స్

దత్తాత్రేయ కుమార్తెకు కార్యదర్శి పదవి



## సత్వరమే తుమ్మిడిహెట్టికి డీపీఆర్

వార్ధాకు బదులు తుమ్మిడిహెట్టి బరాజ్‌పై కేబినెట్‌లో నిర్ణయం తీసుకుంటాం

పాలన రెండేళ్లు పూర్తయ్యే నాటికి ప్రాజెక్టుల పనుల్లో ఫలితాలు కనిపించాలి

నీటిపారుదల శాఖపై సమీక్షలో మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశం

## గుర్తింపుకార్డుగా ఆధార్

బిహార్‌లో ఓటర్ల జాబితా సమగ్ర సవరణ అంశంలో ఈసీకి సుప్రీంకోర్టు ఆదేశం

9వ తేదీలోగా ఆదేశాలు అమలుచేయాలని సూచన

అయితే ఆధార్ అనేది పౌరసత్వానికి రుజువు కాదని వ్యాఖ్య



## నేడే ఉపరాష్ట్రపతి ఎన్నిక


అన్ని ఏర్పాట్లు పూర్తి

రంగంలో ఎన్‌డిఏ అభ్యర్థి సిపి రాధాకృష్ణన్, ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థి సుదర్శన్ రెడ్డి



న్యూఢిల్లీ : భారత ఉప రాష్ట్రపతి పదవికి ఎన్నిక నే డు (మంగళవారం) జరుగుతుంది. ఇందుకు అ న్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఈసారి పోటీ తీవ్రస్థాయి ముఖాముఖీగా ఉంది. అధికార బిజెపి సా రధ్యపు ఎన్‌డిఎ అభ్యర్థి సిపి రాధాకృష్ణన్, ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా బి సుదర్శన్ రెడ్డి రంగంలో ఉన్నారు. జగదీప్ ధన్‌ఖడ్ ఆకస్మిక రాజీనామాతో ఎన్నిక అనివార్యం అయింది. అధికార ఎన్‌డిఎకు గెలిచేందుకు అవసరం అయిన మెజార్టీ ఉంది. అ యినప్పటికీ ఎటువంటి అవాంఛనీయ పరిస్థితి త లెత్తకుండా చూసుకుంటూ బిజెపి అగ్రనేతలు జా గ్రత్తలు వహించారు. పార్లమెంట్ ఉభయసభల స భ్యులు ఎంపిలతో కూడిన ఎలక్టోరల్ కాలేజ్ ద్వా రా ఈ ఎన్నిక జరుగుతుంది. ఎంపిలు తమ ఓట్ల ను పార్లమెంట్ హౌస్‌లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల మధ్య వినియోగించుకునేందుకు ఏర్పాట్లు చేశారు. కౌంటింగ్ ఆ రుగంటలకు ఆరంభమవుతుంది. ఫలితం సాయం త్రం దాటిన తరువాత ఎప్పుడైనా ప్రకటిస్తారు. ఉప రాష్ట్రపతి పదవికి ఎన్నిక ఎంపీల ఆత్మ ప్రభోధానుసారం జరుగుతుంది. పార్టీల వారిగా తమ ఎంపిలకు విప్‌లు జారీ చేసే అవకాశం ఉండదు. ఎన్నిక కేవలం సీక్రెట్ బ్యాలెట్ పద్ధతిలోనే జరుగుతుంది. ఈ ఎన్నిక ప్రక్రియకు రాజ్యసభ సెక్రెటరీ జనరల్

(మిగతా 2వ పేజీలో)



# గత పాలకులు హైదరాబాద్ ప్రజల దాహార్తిని పట్టించుకోలేదు

గోదావరి జలాలు నెత్తి మీద చల్లుకుని తామే ఏదో చేసినట్టు నమ్మించారు: రేవంత్

కాంగ్రెస్ హయాంలోనే నగరానికి కృష్ణా, గోదావరి జలాలు

ప్రస్తుతం ఎల్లంపల్లి నుంచి గోదావరి జలాలు తరలిస్తున్నాం

తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత- చేవెళ్ల కడతామన్న సీఎం

గోదావరి రెండు, మూడో దశ పథకానికి శంకుస్థాపన

16 రిజర్వాయర్లతో పాటు ట్రంపెట్ ఇంటర్ చేంజ్ ప్రారంభం

హైదరాబాద్: 'తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత పదేళ్లలో కృష్ణా, గోదావరి నదుల నుంచి చుక్క నీరు కూడా హైదరాబాద్‌కు తరలించలేదు. గత పాలకులు నగర ప్రజల దాహార్తిని పట్టించుకోలేదు. కాంగ్రెస్ తెచ్చిన గోదావరి జలాలను నెత్తి మీద చల్లుకుని తామే ఏదో చేసినట్టు కొందరు నమ్మించారు. నెత్తి మీద నీళ్లు చల్లుకున్నంత మాత్రాన వాళ్ల పాపాలు తొలగిపోవు..' అని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. సోమవారం గోదావరి రెండు, మూడో దశ తాగునీటి సరఫరా, మూసీ నది పునరుజ్జీవం పథకాలకు గండిపేట వద్ద ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు.

### నిజాం దూరదృష్టి వల్లే నగరానికి తాగునీళ్లు

'శ్రీపాద ఎల్లంపల్లి నుంచి గోదావరి జలాలను హైదరాబాద్‌కు తరలిస్తున్నాం. కానీ ఆ సంగతి మరిచిపోయి కొందరు మల్లన్నసాగర్ అని మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ హయాంలో అప్పటి సీఎం వైఎస్సార్ చొరవతోనే

(మిగతా 2వ పేజీలో)

హిమాయత్‌సాగర్‌కు తెస్తున్నది

## కాళేశ్వరం జలాలు కాదా?

చిల్లర ప్రచారం చేస్తున్నందుకు సిఎం సహా కాంగ్రెస్ నేతలు క్షమాపణలు చెప్పాలి

రూ.12వేల కోట్ల డ్రగ్స్ తయారవుతుంటే సిఎం ఏం చేస్తున్నారు?

పార్టీలో అంతర్గత చర్చల తరువాతే కవితపై

చర్యలు ఇప్పుడు నేను మాట్లాడడానికి ఏం లేదు

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్




హైదరాబాద్: కాళేశ్వరం నీళ్లు వాడుకుంటూ నే కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేస్తోందని బి ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై చిల్లర ప్రచారం చేస్తున్నందుకు సిఎం రేవంత్‌రెడ్డితో సహా కాంగ్రెస్ నేతలు ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఆధారపడి గోదావరి జలాల పథకానికి సిఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేస్తున్నారని చెప్పారు. శంకుస్థాపన చేయాల్సి వస్తే కొండపోచమ్మసాగర్ వద్ద చేయాలి.. లేదా మల్లన్నసాగర్ వద్ద చేయాలని కానీ, గండిపేట వద్ద చేస్తున్నారని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం కూలేశ్వరం అయిందన్న వారే గోదావరి జలాలను అక్కడి నుంచి తరలిస్తున్నారని తెలిపారు. కాళేశ్వరం తెలంగాణకు కల్పతరువు అని తేలియిపోందని చెప్పారు. తెలంగాణ భవన్‌లో సోమవారం

(మిగతా 2వ పేజీలో)

## స్వదేశీ మేళాకు పట్టం కట్టండి

ట్రంప్ సుంకాల వేళ ఎన్‌డీఏ ఎంపీలకు మోదీ ఉద్బోధ

ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో జాగ్రత్తగా ఓటేయాలని సూచన



న్యూఢిల్లీ: స్నేహితుడు, శత్రువు అనే బేధం లేకుండా అమెరికా ప్రభుత్వం అందరిపై సుంకాలతో బాదేస్తున్న వేళ ప్రధాని మోదీ స్వదేశీరాగం అందుకున్నారు. విదేశీ వస్తువులపై మోజు తగ్గించుకుని స్వదేశీ వస్తువులకు పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. ఢిల్లీలో సోమవారం ఎన్‌డీఏ కూటమి ఎంపీలతో

(మిగతా 2వ పేజీలో)

## 42% రిజర్వేషన్లు ఇచ్చాకే 'స్థానికం'



పార్టీ ఆలోచన ఇదే... 90 శాతం ప్రజలకు పథకాలు అందుతున్నాయి

సీఎం రేవంత్, టీపీసీసీ చీఫ్ సమన్వయంతో పనిచేస్తున్నారు.. కామారెడ్డి డిక్లరేషన్‌కు పార్టీ కట్టుబడి ఉంది...

టీపీసీసీ విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశంలో మీనాక్షి నటరాజన్

హైదరాబాద్: రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాకే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తామని రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షీ నటరాజన్ స్పష్టం చేశారు. కామారెడ్డిలో చేసిన బీసీ డిక్లరేషన్‌కు పార్టీ కట్టుబడి ఉందన్నారు. స్థానిక ఎన్నికల విషయంలో రిజర్వేషన్ల కల్పనే ప్రధానమని పార్టీ యోచిస్తోందని చెప్పారు. సోమవారం గాంధీ భవన్‌లో టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన టీపీసీసీ విస్తతస్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ భేటీలో మీనాక్షి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ సమన్వయంతో పనిచేస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు 90 శాతం మంది ప్రజలకు అందుతున్నాయన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై వచ్చే నెల నుంచి పార్టీ దృష్టి సారిస్తుందని.. ఉపఎన్నికలో గెలుపే లక్ష్యంగా నేతలంతా పనిచేయాలని పిలుపునిచ్చారు. వచ్చే వారంలో డీసీసీ కమిటీలు పూర్తవుతాయని.. గ్రామ శాఖ అధ్యక్షుల ఎంపికను 3 నెలల్లో పూర్తి చేస్తామని చెప్పారు. ఈ నెల 15న కామారెడ్డిలో బీసీల సమరభేరి సభను విజయవంతం చేయాలని మీనాక్షి పిలుపునిచ్చారు.

### చేరికలను ఆహ్వానించాలి: భట్టి


రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అజేయంగా నిలపడం కోసం

(మిగతా 2వ పేజీలో)

## ఆ రెండు శాఖల్లోనే ఆదాయం పెరిగిందా!

మిగిలిన శాఖల ఆదాయం పరిస్థితేంటి?

ఉన్నతాధికారులను ప్రశ్నించిన మంత్రివర్గ ఉపసంఘం



హైదరాబాద్: 'వాణిజ్య పన్నుల్లో 4.7 శాతం, గనుల శాఖలో 18.6 శాతం మేరకు ఆదాయం పెరుగుదల కనిపిస్తోంది. మరి ఇతర ఆదాయార్జన శాఖల మాటేమిటి? ఎందుకు ఆయా శాఖలు ఆదాయ సమీకరణలో వెనుకబడ్డాయి?'అని ఆదాయ వనరుల సమీకరణపై ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం ఉన్నతాధికారులను ప్రశ్నించింది. మిగిలిన శాఖల్లో కూడా ఆదాయం పెరుగుదల కోసం తీసుకోవాల్సిన చర్యలకు ఉపక్రమించాలని, ఇందుకు అవసరమైన కార్యాచరణను రూపొందించుకోవాలని ఆదేశించింది. సోమవారం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన

(మిగతా 2వ పేజీలో)








## అంగరంగ వైభవంగా

# యువసేన వినాయకుడి శోభాయాత్ర

- దేదీప్య మానమైన విద్యుత్తు దీపాలు
- దారి పొడువునా కళాకారుల ప్రదర్శనలు
- భక్తులను మంత్రముగ్ధులను చేసిన యువసేన గణనాధుని శోభాయాత్ర







కాప్రా, వార్త మిర్రర్, సెప్టెంబర్ 08 :వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏఎస్ రావునగర్ డివిజన్ పరిధి లోని టీఎస్ఐఐసీ కాలనీలో యువసేన యూత్ అసోసియేషన్ చైర్మన్ సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం వినాయకుని నిమజ్జన ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గత 11 రోజులుగా భక్తిశ్రద్ధలతో పూజలు అందుకున్న గణనాధున్ని మేళ తాళాలు భాజా భజంత్రీల మధ్య దేదిప్య మానమైన విద్యుత్తు దీపాలతో కాప్రా చెరువులో నిమజ్జనానికి తరలించారు. వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చిన కళాకారుల ప్రదర్శనలు చూపరాలను ఆకట్టుకున్నాయి. సాయంత్రం నాలుగు గంటలకు గణనాథుని మండపం నుంచి నిమజ్జనానికి తరలించారు. మేళ తాళాలతో నృత్యాలతో భారీ ప్రదర్శన మధ్య వీడ్కోలు పలికారు. నిమజ్జనం సందర్భంగా వివిధ రకాల ప్రదర్శనలు నిర్వహించడంతో సుమారు కిలోమీటర్లు పొడవునా శోభాయాత్ర కొనసాగింది. తొలుత గణనాధుని లడ్డూలను వేలం వేశారు. గత 27 సంవత్సరాలుగా సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న యువసేన వినాయక మండపం ప్రతి ఏటా ఆకర్షణగా నిలుస్తుంది. టిఎస్ఐఐసి కాలనీ గ్రౌండ్ లో అంగరంగ వైభవంగా వినాయక చవితి ఉత్సవాలను 11 రోజులపాటు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. యువసేన వినాయకుని దర్శించుకునేందుకు కాప్రా, ఏఎస్ రావు నగర్, చర్లపల్లి, మీర్ పేట్ హౌసింగ్ బోర్డు డివిజన్ల పరిధి నుంచే కాకుండా నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా ప్రతి రోజు భక్తులు తరలివచ్చి గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేవలం గణనాథుని మండప నిర్మాణానికి దాదాపు 12 లక్షల రూపాయలను ఖర్చు చేసి సర్వంగ సుందరంగా తీర్చిదిద్దారు. మంటపంలోనికి ప్రవేశించగానే బాల రాముడు, శివుని ప్రతిమలు భక్తులను ఇట్టే ఆకట్టుకుంటున్నాయి. విశాలమైన గ్రౌండ్ లో ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ఏర్పాట్లు చేయడంలో నిర్వాహకులు సఫలీకృతమయ్యారు. గణనాథుని ప్రతిమ సుమారు నాలుగు లక్షలతో గణనాథుని ప్రతిమను రూపొందించారు. ప్రతిని త్యం ఘనంగా వివిధ వర్గాల ప్రజలు హెూమాలు, పూజలు నిర్వహించి ప్రసాదాలు పంపిణీ చేశారు. ప్రతిరోజు వీఐపీల తాకిడితో సందడిగా మారింది. వినాయక చవితి నుంచి మొదలుపెట్టుకొని నిమజ్జనం పూర్తయ్యేంతవరకు ఈ సంవత్సరం సుమారు రూ. 60 లక్షల ఖర్చు అవుతుందని నిర్వాహకులు వివరించారు. ప్రతి ఏటా నిర్వహణ ఖర్చు లక్షల్లో పెరుగుతున్నప్పటికీ భక్తులకు మెరుగైన సేవలు అందిస్తున్నామన్నారు. రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ, స్థానిక ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి యువసేన యూత్ వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్సీలు చింతపండు నవీన్, మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, స్థానిక కార్పొరేటర్లు పన్నాల దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, పారిశ్రామికవేత్తలు, వివిధ పార్టీల నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




















## మిర్యాలగూడ తహసిల్దార్ పరిధిలో విధుల్లో చేరిన గ్రామ పాలనాధికారులు

మిర్యాలగూడ సెప్టెంబర్ 8:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ తహసీల్దార్ పరిధిలో 15 క్లస్టర్లకు 16మంది గ్రామపరిపాలన అధికారులు సోమవారం తహసీల్దార్ ఎస్. సురేష్ కుమార్ సమక్షంలో విధుల్లో చేరారు. మిర్యాలగూడ మండలంలో 46 గ్రామపంచాతిలు, 24 రెవిన్యూ గ్రామాలు ఉండగా వాటిని 15 క్లస్టర్లుగా ఏర్పాటు చేసి గ్రామ పాలన అధికారులను నియమించామని తహసీల్దార్ తెలిపారు. క్లస్టర్ లోని గ్రామాల్లో భూ భారతి తదితర సమస్యలను జిపిఓల ద్వారా పరిష్కారానికి కృషి చేస్తారని ఆయన తెలిపారు. విధుల్లో చేరిన జిపిఓలకు తహసీల్దార్ సురేష్ కుమార్ దిశానిర్దేశం చేశారు. వ్యవస్థకు గౌరవం తెచ్చేలా పని చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రజినీకాంత్, సీనియర్ అసిస్టెంట్ ఎం.ఏ. మతీన్, ఆర్ఐలు టీ. రామకృష్ణ, కృష్ణయ్యలున్నారు.




## కరాటే పోటీల్లో మెరిసిన ప్రగతి విద్యార్థులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 8: కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన మూడవ రాష్ట్రస్థాయి కుంగ్ ఫు మరియు కరాటే పోటీల్లో రాయికల్ పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో పాల్గొన్న కడకుంట్ల సాత్విక్, స్తంభం పావని, చిలివేరి సమన్వి, బూర్గుల శ్రీకృతి, చిలివేరి విహాన్, మిసారీ అద్భుత క్రీడాస్ఫూర్తి ప్రదర్శించి బంగారు పతకాలను కైవసం చేసుకున్నారు. తమ కఠోర శ్రమ, క్రమశిక్షణ, క్రీడాపట్ల చూపిన ఆసక్తితో విజయం సాధించిన విద్యార్థులను పోటీ నిర్వాహకులు,కరాటే మాస్టర్ కనుక ప్రభాకర్ అభినందించారు. ఈ సందర్భంగా ప్రగతి పాఠశాల యాజమాన్యం విద్యార్థులను అభినందించింది. పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ, "చదువుతో పాటు విద్యార్థులు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఇతర ప్రతిభావేదికలలోనూ రాణించడం ఎంతో గర్వకారణం. ఈ విజయాలు వారికి భవిష్యత్తులో మరింత ప్రోత్సాహాన్ని అందిస్తాయి" అని పేర్కొన్నారు. అకాడమిక్ డైరెక్టర్ బాలె నిఖిల్ కుమార్ మాట్లాడుతూ, ప్రగతి విద్యార్థులు ప్రతీ రంగంలోనూ ప్రతిభను కనబరుస్తుండడం పాఠశాల గౌరవాన్ని మరింత పెంచుతోందని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఈ విజయంపై సంతోషం వ్యక్తం చేస్తూ, పిల్లల కృషికి ప్రశంసలు కురిపించారు.




## కరాటేతో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 8 : కరాటేతో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని ఎస్సై సుధీర్ రావు అన్నారు. జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ లో సోమవారం కరీంనగర్ పట్టణంలోని రెవెన్యూ భవన్ లో జరిగిన 3వ రాష్ట్ర స్థాయి ఓపెన్ టు ఆల్ స్టైల్స్ కుంగ్ ఫు అండ్ కరాటే ఛాంపియన్‌షిప్ 2025 పోటీలలో బంగారు పతకాలు సాధించిన పడకంటి జాహ్నవి, యశోద సాహిత్య, కనుక అశ్వితనంద, ఇంద్రాల చైత్రిక, ఉట్నూరి జాహ్నవి, గోసికొండ విష్ణుప్రియ, చిలివేరి సమన్వి, చిలివేరి విహాన్, రాజారపు శివాని, రాజారపు నిత్యశ్రీ, బండపెల్లి మానిరుథ్, బొమ్మకంటి రుగ్వేద్, స్థంభం పావని, బూర్గుల శ్రీకృతి, పటేల్ మిశ్రీ, కడకుంట్ల సాత్విక్, కనుక వికాన్షి, పెరుమ%శీ%డ్ల విశ్వర్షి, పెరుమండ్ల విహారిలకు ఎస్సై సుధీర్ రావు పతకాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కరాటేతో శారీరక దృఢత్వంతో పాటు ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ కనుక ప్రభాకర్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వాంబే కాలనీ లడ్డు వేలం పాటలో 32,500కు లడ్డును దక్కించుకున్న నటనం హిమాన్షు పటేల్



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... సెప్టెంబర్.. 08 : హస్తినాపురం డివిజన్ వాంబే కాలనీ లొ గణేష్ ఉత్సవ సమితి వారి ఆధ్వర్యంలో కొలువైన గణనాధుని వద్ద నిత్య పూజలు అందుకున్న లడ్డూ ప్రసాదం ల వేలం పాటలు పోటా పోటీగా జరిగిన వేలం పాటలో 32,500కు లడ్డును నటనం హిమాన్షు పటేల్ కైవాసం చేసుకున్నారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ సమితి సభ్యులు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం విఘ్నేశ్వర స్వామి నవరాత్రుల మహో రీత్సవం ను ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలియ జేశారు. స్వామి వారి లడ్డూ ప్రసాదం ను దక్కించుకున్న వారికి వారి కుటుంబ సభ్యులకు విఘ్నాలు తొలగించి విజయాలు సాధించేలా స్వామీ వారి కృపా కటాక్షముల ఉండాలని ఆకాంక్షించారు. వారికి శాలువా లతో సత్కరించి అభినందనలు తెలిపారు. వేలంపాట పాడి తీసుకున్నారు. వారిని కమిటీ సభ్యులు శాలువా తో సత్కరించి, స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళల వారి కుటుంబ సభ్యులకు ఉండాలి అని ఆకాంక్షించారు. కాలనీవాసులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రజలకు ఉచితంగా విద్యా, వైద్యం అందే వరకు ప్రభుత్వాలపై పోరాడుదాం

### ఏఐఎఫ్డివై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనం సుధాకర్




మిర్యాలగూడ , సెప్టెంబర్ 8:-( వార్త మిర్రర్) ప్రజలకు ఉచితంగా విద్యా వైద్యం అందే వరకు ప్రభుత్వాలపై పోరాడాలని ఏఐఎఫ్ డివై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనం సుధాకర్ అన్నారు. వీర తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధులు, మాజీ ఎమ్మెల్యే అమర మద్దికాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యా వైద్యం ప్రభుత్వ రంగాలలో కొనసాగించాలని జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా ఏఐఎఫ్డివై, ఏఐఎఫ్డిఎస్ నలగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని జ్యోతిరావు పూలే బిసి భవన్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఏఐఎఫ్డివై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనం సుధాకర్ మాట్లాడుతూ రాజ్యాంగంలో పొంద పరిచిన ప్రజలకు ఉచితంగా అందవలసిన ప్రాథమిక అవసరాలలో విద్య, వైద్యం అత్యంత కీలకమని గుర్తు చేశారు. అలాంటి విద్యా వైద్యం సామాన్య మధ్యతరగతి ప్రజలకు అందని ద్రాక్షగా మారిందని ఆరోపించారు. పాలకవర్గాలు స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలకు అందవలసిన ప్రాథమిక సదుపాయాలను కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేసి రాష్ట్రాన్ని, దేశాన్ని ఏలుతున్నారని ఆరోపించారు. అలాగే వైద్యం సామాన్య ప్రజలకు పెను భారంగా మారిందన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత టిఆర్ఎస్ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు వైద్య వ్యవస్థను ప్రైవేటు సంస్థలకు అప్ప చెప్పి ప్రభుత్వ ఆస్పత్రులలో కనీస సదుపాయాలు లేకుండా సిబ్బంది లేకుండా నీరుగార్చే విధానానికి ఒడిగట్టిందని అన్నారు. ప్రాథమిక విద్య నుండి ఉన్నత విద్యా వరకు సామాన్య మధ్యతరగతి ప్రజలు ఉచ్చితంగా చదువుకునే పరిస్థితి లేకుండా ప్రభుత్వాలు తమ విధానాలను చూపిస్తున్నాయని అందులో భాగంగానే రెండు రంగాలకు ప్రతి ఏటా దేశ, రాష్ట్ర ఆర్థిక బడ్జెట్లలో తగిన నిధులు కేటాయించకపోవడం స్పష్టత ఏర్పడుతుందన్నారు. ఆనాడు మద్దికాయల ఓంకార్ విద్య, వైద్యం ప్రజలకు ఉచితం కావాలని చట్టసభలలో గర్జించారని స్ఫూర్తితో ప్రజలకు ఉచితంగా విద్య, వైద్యం అందే వరకు యువజన, విద్యార్థులు, మహిళలు అన్ని వర్గాల ప్రజలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహించాలన్నారు.ఏఐఎఫ్డిఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు పోతుగంటి కాశి అధ్యక్షుడు జరిగిన సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్, బీసీ సంఘం నాయకులు శ్రీరాములు, ఏఐఎఫ్డిడబ్ల్యూ జాతీయ కమిటీ సభ్యులు వసుకుల సైదమ్మ, ఏఐఎఫ్బి జిల్లా అధ్యక్షులు పరంగిరాము, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు ముండ్లగిరి కాంతయ్య, ఎరుకల కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు వజిగిరి అంజయ్య, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పాదూరి గోవర్ధన, జిల్లా కమిటీ సభ్యులు మనుల అరుణ, బీసీ సంఘం నాయకులు నాగేశ్వరరావు, ఏఐఎఫ్డిఎస్ జిల్లా కార్యదర్శి వసుకుల భరత్, ఏఐఎఫ్డివై జిల్లా కార్యదర్శి వసుకుల కిరణ్ పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి వెంటనే మొండి బకాయలను విడుదల చేయాలి

### విద్యారంగాన్ని పట్టించుకొని ప్రభుత్వం

### ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్




వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 8 : పెండింగ్ లో ఉన్న 8700 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో స్థానిక కొత్త బస్టాండ్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది.బి ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందని విద్యార్థులకు రావలసిన ఫీజులను 8700 కోట్లను పెండింగ్ లో పెట్టింది. తద్వారా విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లాలంటే కళాశాల యాజమాన్యాలు ఫీజులు చెల్లించాలని పేద బడుగు బలహీన దళిత గిరిజన విద్యార్థుల దగ్గరి నుండి ఫీజులు వసూలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేసే కుట్రపూరిత చర్య రేవంత్ సర్కార్ చేస్తుందని తెలియజేశారు. బడుగు బలహీన విద్యార్థులు విద్యావంతులై సమస్యల పట్ల నాణ్యమైన విద్య పట్ల అధికారులను ప్రశ్నిస్తారని ఎక్కడికక్కడ అణిచివేస్తూ విద్యారంగాన్ని అదో పాతాళానికి నెట్టివేస్తుంది. ఎన్నికల హామీలు కేవలం హామీలుగానే ఉన్నాయి తప్ప అమలు కావడం లేదని ఎద్దేవ చేశారు. అధికారులు మంత్రులు పేపర్ల ప్రకటనలకే తప్ప సమస్య పరిష్కారం జరిగిన దాఖలాలు లేవని తెలిపారు. మత్తు, మాదకద్రావ్యాలు, గంజాయి విచ్చలవిడిగా పాఠశాలలో, కళాశాలల కేంద్రంగా పెరిగిపోతున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, విద్యార్థులను పట్టించుకునే బాధ్యత ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించారు. అదేవిధంగా సకాలంలో ఫీజులు అందని కారణంగా కొన్ని ప్రైవేటు కళాశాలలో డిగ్రీ కళాశాలలో మూసివేసిన వైనం చోద్యం చూస్తుంది ఈ ప్రభుత్వం. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి వెంటనే మొండి బకాయలను విడుదల చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది అని అన్నారు. తక్షణమే విద్యా సంస్థలను విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. విద్యాశాఖకు మంత్రి లేకపోవడమే రేవంత్ రెడ్డి సర్కార్ కి విద్యారంగంపై ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుందని అన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేయకపోతే రాష్ట్ర సచివాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జీ రాపాక నిఖిల్, మనోజ్, రాజు, అనిల్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు డిమాండ్స్ పెండింగ్ లో ఉన్న 8700 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలి. విద్యాశాఖకు మంత్రి నియమించాలి. ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీ లలో ఐదవ గ్యారంటీ 5లక్షలు ఆర్థిక సహాయం విదార్థులకు అందించాలి.

## సెప్టెంబర్ 21 నుంచి అక్టోబర్ 3 వరకు పాఠశాలలకు దసరా సెలవులు

### రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : తెలంగాణ ప్రభుత్వం దసరా సెలవులను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. సెప్టెంబర్ 21 నుంచి అక్టోబర్ 3 వరకు పాఠశాలలకు సెలవు ఇస్తున్నారు. సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 5 వరకు జూనియర్ కళాశాలలకు సెలవులు ప్రకటించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది

## రెవిన్యూ డివిజన్ పరిధిలోని 10 మండలాలలో 83 మంది జీపీఓల నియామకం



మిర్యాలగూడ సెప్టెంబర్ 8:-( వార్తా మిర్రర్) మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ పరిధిలోని 10 మండలాల్లో 83 మంది గ్రామ పాలన అధికారుల(జీపీఓ ల)ను ప్రభుత్వం కేటాయించిందని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ తెలిపారు. గతంలో రెవిన్యూ శాఖలో విఆర్ఓ, విఆర్ఎలుగా పని చేసిన వారిని ప్రభుత్వం అర్హతలను బట్టి నియమించిందని ఆయన తెలిపారు. మిర్యాలగూడ మండలంలో 15 క్లస్టర్లు ఉండగా 16మందిని, %ఖ%అడవిదేవులపల్లిలో నాలుగు క్లస్టర్లకు నలుగురిని, అనుములలో 7క్లస్టర్లకు ఏడుగురిని, దామరచర్లలో 8 క్లస్టర్లకు 8మంది, మాడ్గులపల్లిలో 9 క్లస్టర్లకు 9మంది, నిడమానూరులో 8 క్లస్టర్లకు 8 మంది, పెద్దవూరలో 8 క్లస్టర్లకు 8మంది, తిరుమలగిరి సాగర్ లో 8క్లస్టర్లకు 8మంది, త్రిపురారం 9 క్లస్టర్లకు 9మంది, వేములపల్లిలో 6 క్లస్టర్లకు 6మందిని ప్రభుత్వం కేటాయించిందని ఆయన తెలిపారు. నీతి నిజాయితీగా సమర్థవంతంగా సేవలు అందించాలని రెవిన్యూ శాఖ పట్ల ప్రజలకు గౌరవం కలిగేలా చేయాలని ఆయన కోరారు.

## బిజేపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా బండ కార్తీకచంద్రారెడ్డి



సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 8 ......సికింద్రాబాద్ నియోజకవర్గం తార్నాక ప్రాంతానికి చెందిన గ్రేటర్ హైదరాబాద్ తొలి మేయర్ బండ కార్తీకచంద్రారెడ్డి భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా నియమితులయ్యారు. సోమవారం ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు తెలంగాణ రాష్ట్ర బిజెపి పూర్తి స్థాయి కమిటీనీ ప్రకటించారు. ఇందులో గ్రేటర్ హైదరాబాద్ నుంచి ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా కార్తీకరెడ్డికి అవకాశం కల్పించారు. మాజీ మేయర్ గా బిజేపిలో చేరిన నాటి నుంచి పార్టీని నమ్ముకుని అంకిత భావంతో పని చేస్తున్న బండ కార్తీకరెడ్డి సేవలను పార్టీ జాతీయ నాయకత్వం, రాష్ట్ర నాయకత్వం గుర్తించి సముచితమైన స్థానాన్ని కల్పించినందుకు తార్నాక, సికింద్రాబాద్ నియోజక వర్గం బిజెపి శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## ఎంఎల్సిని కలిసిన నూతనంగా ఎన్నికైన పద్మశాలి సంఘ సభ్యులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 8 : జగిత్యాల జిల్లా రాయికల్ మండల నూతనంగా ఎన్నికైన పద్మశాలి సంఘ సభ్యులు సోమవారం రోజున ఎమ్మెల్సీ ఎల్ రమణ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవా సంఘం నూతన అధ్యక్షులు భోగ రాజేశం, క్యాసియర్ ఆడేపు నర్సయ్య, ఉపాధ్యక్షుడు దాసరి గంగాధర్, మాజీ అధ్యక్షులు తాటిపాములు విశ్వనాథం, యువజన సంఘం అధ్యక్షులు సామల్ల సతీష్, హనుమాన్ వాడ అధ్యక్షుడు సిరిపురం రఘు, శ్రీరాముల కిరణ్ లు పాల్గొన్నారు.

# గత పాలకులు హైదరాబాద్ ప్రజల దాహార్తిని పట్టించుకోలేదు

కృష్ణా, గోదావరి జలాలు హైదరాబాద్‌కు వచ్చాయి. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే మరోసారి గోదావరి జలాల తరలింపునకు ముందడుగు పడింది. వందేళ్లకు పైగా ఈ నగరానికి తాగు నీరు అందుతోందంటే ఆనాటి నిజాం సర్కార్ దూరదృష్టే కారణం. నగరానికి ప్రతి ఏటా 3 శాతం చొప్పున వలసలు పెరుగుతున్నాయి. జనాభా కోటిన్నర దాటడంతో అందుకు తగ్గట్టుగా భవిష్యత్తు ప్రణాళికలు అవసరం..' అని సీఎం పేర్కొన్నారు.

**'తుమ్మిడిహెట్టి'పై మహారాష్ట్రను ఒప్పిస్తాం**


'గోదావరిపై తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత%-%చేవెళ్ల కట్టి ఆదిలాబాద్, రంగారెడ్డి జిల్లాల రైతులకు సాగునీరు అందిస్తాం. దివంగత వైఎస్సార్ తుమ్మిడిహెట్టి వద్దే దీనిని ప్రారంభించారు. అయితే గత బీఆర్ఎస్ పాలకులు కాసుల కక్కుర్తితో తలను తొలగించి చేవెళ్ల, తాండూరు, పరిగికి సాగునీరు అందకుండా చేశారు. త్వరలో ఈ ప్రాజెక్టు విషయంలో మహారాష్ట్ర సీఎంను కలిసి చర్చించి ఒప్పిస్తాం..' అని రేవంత్ చెప్పారు.

**మూసీ ప్రక్షాళన చేసి తీరతాం..**

'మూసీ మురికికూపంగా మారి విషం చిమ్ముతోంది. ఎల్బీనగర్, ఇబ్రహీంపట్నం, భువనగిరి, ఆలేరు ప్రాంతాల్లో నీరు తాగితే పశువులే కాదు, మనుషుల ప్రాణాలు సైతం పోతున్నాయి. పుట్టబోయే బిడ్డలు కూడా అంగవైకల్యంతో పుడుతున్నారు. నల్లగొండ జిల్లాలో పాదయాత్ర చేసినప్పుడు ఎలాగైనా సరే మూసీని పునరుజ్జీవింపజేయాలని స్థానికులు కోరారు. వారికిచ్చిన మాట ప్రకారం మూసీ ప్రక్షాళన చేసి తీరతాం. గోదావరి జలాల తరలింపు ద్వారా జంట నగరాల తాగునీటి సమస్యను పరిష్కరించడమే కాకుండా మూసీ కాలుష్యాన్ని నివారించడం ద్వారా ఆ సమస్య నుంచి నల్లగొండ జిల్లా ప్రజలకు విముక్తి కల్పిస్తాం. ఫ్యాక్టరీల కాలుష్యం మూసీలో కలవకుండా నియంత్రిస్తాం. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు నిర్వాసితులందరినీ ప్రభుత్వం ఆదుకుంటుంది. హైదరాబాద్‌ను సుందర నగరంగా తీర్చిదిద్దుతాం..' అని ముఖ్యమంత్రి అన్నారు.

**డిసెంబర్ 9న విజన్ డాక్యుమెంట్ విడుదల**

'వందేళ్లకు సరిపడా ప్రణాళికతో డిసెంబర్ 9న తెలంగాణ రైజింగ్%-%2047 విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేసి తెలంగాణ సమాజానికి అంకితం ఇవ్వబోతున్నాం. గేట్ వే ఆఫ్




హైదరాబాద్ ప్రాజెక్టు కోసం ప్రణాళికలు సిద్ధం చేశాం. రాబోయే పదేళ్లలో హైదరాబాద్‌ను అద్భుతమైన నగరంగా తీర్చిదిద్దడమే కాకుండా లక్షలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. మహానగరాన్ని అభివృద్ధి చేయడంలో ప్రతి ఒక్కరూ అండగా నిలబడాలి. ప్రభుత్వం తలపెట్టిన అభివృద్ధి కార్యక్రమాల్లో కలిసిరావాలి..' అని సీఎం పిలుపునిచ్చారు.

**నియో పొలిస్ ట్రంపెట్ ఇంటర్ చేంజ్ ప్రారంభం**

కోకాపేట వద్ద నియో పొలిస్ ట్రంపెట్ ఇంటర్ చేంజ్‌ను సోమవారం సీఎం ప్రారంభించారు. అదేవిధంగా గండిపేట వద్ద హెదరాబాద్ జలమండలి ఆధ్వర్యంలో నిర్మించిన 16 రిజర్వాయర్లను కూడా ప్రారంభించారు. అనంతరం ప్రాజెక్టు ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. ఈ కార్యక్రమాల్లో మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, గడ్డం వివేక్ వెంకటస్వామి, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మన్లు పాల్గొన్నారు.

# నేడే ఉపరాష్ట్రపతి ఎన్నిక

పిసి మోడీ రిటర్నింగ్ అధికారిగా వ్యవహరిస్తున్నారు. ఆయనకు ఇద్దరు సీనియర్ అధికారులు సహాయకులుగా నియమితులు అయ్యారు. ఎన్‌డిఎ అభ్యర్థిగా ఉన్న సిపి రాధాకృష్ణన్ ఇప్పుడు మహారాష్ట్ర గవర్నర్‌గా ఉన్నారు. బిజెపికి, సంఘ్ పరివార్‌కు అత్యంత విధేయుడు. ప్రతిపక్షాలు ఈ సారి తమ వైపు నుంచి అన్ని పార్టీల మద్దతు కూడగట్టుకుని జస్టిస్ బి సుదర్శన్ రెడ్డిని నిలిపాయి. దీనితో ఈ సారి ఎన్నికకు ప్రాధాన్యత పెరిగింది. ఎన్‌డిఎ, కాంగ్రెస్ సారథ్యంలోని ప్రతిపక్షాల ఎంపిలు బృందాల వారిగా సోమవారం వేర్వేరుగా సమావేశాలు నిర్వహించాయి. ఓటు వేసే విధానం గురించి వారికి తెలియచేయడం జరిగింది. ఈ క్రమంలో మాక్‌పోల్ నిర్వహించారు. ఉప రాష్ట్రపతి పదవికి పోటీదార్లు ఇద్దరూ దక్షిణాది రాష్ట్రాలకు చెందిన వారు కావడంతో ఇది మరో ప్రత్యేకతకు దారితీసింది. ఎన్నిక ఓటు విధానం గురించి బిజెపి ఆదివారం ప్రత్యేకంగా వర్క్‌షాప్ నిర్వహించింది. దీనికి దాదాపుగా అందరు ఎన్‌డిఎ ఎంపీలు హాజరయ్యారని వెల్లడైంది. ఇక గత రెండురోజులుగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి అభ్యర్థిత్వం పట్ల ఇంతకు ముందటి వరకూ తటస్థంగా లేదా ఎన్‌డిఎ వైపు మొగ్గు చూపిన ఒకటి రెండు పార్టీలు కూడా మద్దతు వ్యక్తం చేశాయి. ఓటు దశలో అంతరాత్మ ప్రబోధ వైఖరి ఏ పక్షానికి అయినా ఇబ్బందికర పరిణామం తీసుకువస్తుంది. క్రాస్ ఓటింగ్ జరుగకుండా చేసుకునేందుకు ఇరుపక్షాలు యత్నిస్తున్నాయి. ఈ విషయంలో ఎక్కువగా శ్రద్ధ వహించాల్సిన బాధ్యత ఇప్పుడు ఎన్‌డిఎపైనే ఉంది. బీహార్ అసెంబ్లీ ఎన్నికలు వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికల దశలో ఘనమైన విజయం ద్వారా మరింత స్ఫూర్తితో వెళ్లాలని బిజెపి భావిస్తోంది.

**ఇప్పుడు మొత్తం ఓట్లు 781**

లోక్‌సభ,రాజ్యసభలలో ఖాళీలను మినహాయిస్తే ఇప్పుడు మొత్తం ఎంపిలు 781 మంది. ఇందులో 543 మంది లోక్‌సభ ఎంపిలు, రాజ్యసభ ఎంపిలు 245 . 392 ఓట్లు వచ్చిన





వారిని విజేతగా ప్రకటిస్తారు. లేదా చెల్లుబాటు అయిన ఓట్లలో సగానికి ఎక్కువగా సాధించిన వ్యక్తిని కూడా గెలిచినట్లుగా ప్రకటించవచ్చు. ఓటర్లు అయిన ఎంపిలకు పోటీ చేసే అభ్యర్థుల పేర్లతో కూడిన బ్యాలెట్ పేపర్లను అందిస్తారు. ఇక ఎంపి తమ ప్రాధాన్యతను తాము ఓటేసే అభ్యర్థి సంబంధిత పేరు ఉన్న కాలమ్ ఎదురుగా నెంబరు 1 అంకె రాసి ఓటేయాల్సి ఉంటుంది. పదాలు ద్వారా తెలిపితే ఓటు చెల్లకుండా పోతుంది. ఉభయసభల బలాబలాల అధికారిక రికార్డుల ప్రకారం చూస్తే మొత్తం 788 సభ్యులతో ఉంది. అయితే ఈ మధ్యకాలంలో ఏర్పడ్డ ఖాళీల క్రమంలో అసలు ఓట్లు 781. రాజ్యసభకు చెందిన 12 మంది నామినెటెడ్ సభ్యులకు కూడా ఓటు హక్కు ఉంది. విజేతగా ప్రకటించేందుకు 391 మెజార్టీ సంఖ్యాబలంగా ఉంటుంది. ఎన్‌డిఎ మొత్తం బలం 425 మంది ఎంపిలు. ప్రతిపక్షానికి ఉన్న బలం 324. కాగా ఎన్‌డిఎలో కానీ , ప్రతిపక్ష కూటమిలో కానీ లేని పార్టీలు కూడా ఎన్‌డిఎ అభ్యర్థికి మద్దతు ప్రకటించాయి. వైఎస్ జగన్ సారథ్యపు వైఎస్‌ఆర్‌సిపి ఈ కోవకు చెందినదే. ఈ పార్టీకి పార్లమెంట్‌లో 11 మంది ఎంపిల బలం ఉంది. ఈ పార్టీ ఎన్‌డిఎ అభ్యర్థికి మద్దతు ప్రకటించింది. రెండు పార్టీల అభ్యర్థులకు తామూ సమాదూరం పాటిస్తున్నట్లు, కెసిఆర్ పార్టీ బిఆర్ఎస్, బిజెడిలు ఈసారి ఓటింగ్‌కు హాజరు కారాదని నిర్ణయించుకున్నాయి.

### హిమాయత్‌సాగర్‌కు తెస్తున్నది
# కాళేశ్వరం జలాలు కాదా?

బిఆర్ఎస్ నేతలతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ.. మల్లన్నసాగర్ దగ్గర శంకుస్థాపన చేస్తే ఇవి కాళేశ్వరం నీళ్ళే కదా అని రైతులు ఎక్కడ ప్రశ్నిస్తారో అని గండిపేట దగ్గర డ్రామా చేస్తున్నారని విమర్శించారు. జ్ఞానం ఉన్న వాళ్లు ఎవరైనా తల దగ్గర శంకుస్థాపన చేస్తారు.. తలా తోక తెలియని వాళ్లే తోక దగ్గర చేస్తారంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. గత వారమే కాళేశ్వరం కూలిపోయిందని అబద్ధాలు ఆడి, ఇప్పుడు అదే కాళేశ్వరంలో భాగమైన మల్లన్న సాగర్ నుండి మూసీకి నీళ్లు అనుసంధానం చేస్తున్నార ని విమర్శించారు. రాహుల్ విమర్శించే సిబిఐకి కేసు ఇవ్వడం.. కాళేశ్వరంపై రేవంత్‌రెడ్డికి ఉన్న కక్షకు నిదర్శనం అని వ్యాఖ్యానించారు. సిఎం, ప్రభుత్వ వైఖరి అందరికీ అర్థమవుతోందని చెప్పారు. గండిపేటకు తీసుకొస్తున్నది కాళేశ్వరం జలాలా.. కా దా..? అని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెటక్టులో భాగమైన మల్లన్నసాగర్ నుంచి మూసీకి గోదావరి జలాలను తీసుకువచ్చే పథకానికి శంఖుస్థాపన చేసిన సిఎం రేవంత్ రెడ్డికి మల్లన్నసాగర్‌కు గోదావరి నీళ్లు ఎక్కడి నుంచే వస్తాయో చెప్పే నీతి, నిజాయితీ,దమ్ము ఉన్నాయా..? అని ప్రశ్నించారు. ప్రపంచంలోని అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం అని పేర్కొన్నారు. కాళేశ్వరంతో ఇప్పటిదాకా 240 టిఎంసిల నీటి వినియోగం జరిగిందని, 20 లక్షల ఎకరాలకు సాగునీరు అందిందని అన్నారు. 12 లక్షల క్యూసెక్కుల వరద వచ్చినా మేడిగడ్డ బ్యారేజీ కొట్టుకపోలేదని.. కానీ, కాంగ్రెస్ కూలిపోయిందని అబద్దాలు చెపుతున్నారని అసెంబ్లీలో అక్బరుద్దీన్ ఓవైసీ ఎత్తిచూపారని చెప్పారు. 20 నెలలుగా బ్యారేజీలు ఎందుకు రిపేరు చేయడం లేదని కూడా అక్బరుద్దీన్ ప్రశ్నించారని గుర్తు చేశారు. మొదటినుంచి లక్ష కోట్ల అవినీతి అని కాళేశ్వరంపై కాంగ్రెస్‌లోని ప్రతి ఒక్కరూ తప్పుడు ప్రచారం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**విడతల వారీగా ప్రజలు సొమ్మును దోచుకునేందుకు పథకాలు**

కాళేశ్వరం మీద చేప్పిన అబద్దాలను కప్పి పుచ్చుకోవడానికి మల్లన్న సాగర్ దగ్గర కాకుండా గండిపేట దగ్గర ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తున్నాడని కెటిఆర్ విమర్శించారు. లక్షకోట్ల అవినీతి, కాళేశ్వరం కూలేశ్వరం అన్న ఆరోపణలు చేసిన రేవంత్, ముఖం చెల్లకనే ఇలా చేశారని విమర్శించారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టులో ఎలాంటి స్టోరేజ్ కెపాసిటీలను నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయలేదని, తాము మాత్రం కాళేశ్వరం ప్రాజెక్టులో 141 టిఎంసిల నిల్వ సామర్థ్యంతో 15 రిజర్వాయర్లను నిర్మించామని తెలిపారు. దీంతో సహజంగానే నిర్మాణ వ్యయం పెరిగిందన్నారు. 2006లో అంచనాలు రూపొందించిన ప్రాణహిత చేవెళ్లకు, 2015లో అంచనాలు రూపొందించిన కాళేశ్వరానికి మధ్య తేడా ఉంటుందన్నారు. కొండపోచమ్మ సాగర్ నుంచి హైదరాబాద్‌కు గోదావరి జలాలను తీసుకొచ్చేందుకు తమ హయాంలో 1,100 కోట్లతో రూపొందించిన అంచనాలను 7,390 కోట్లకు అంటే ఏడు రెట్లు పెంచి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజాధనాన్ని లూటీ చేస్తుందని ఆరోపించారు. అంతేకాదు 16 వేల కోట్లతో పూర్తయ్యే మూసి సుందరీకరణ ప్రాజెక్టును కూడా 1,50,000 కోట్లకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెంచితే హైదరాబాద్ ప్రజలతో కలిసి దాన్ని బిఆర్ఎస్ అడ్డుకుందన్నారు. దీంతో రూటు మార్చిన రేవంత్ రెడ్డి విడతల వారీగా జనాల సొమ్మును దోచుకునేందుకే ఈ పథకాలను మొదలుపెట్టారని విమర్శించారు.

# స్వదేశీ మేళాకు పట్టం కట్టండి

సమావేశంలో పలు అంశాలపై ప్రధాని మాట్లాడారు. "దేశవాళీ ఉత్పత్తులకు ఆదరణ పెరిగేలా చూడండి. స్వదేశీ మేళాను ఉద్యమస్థాయికి తీసుకెళ్లండి. విదేశాల అధిక టారిఫ్‌ల వంటి ప్రతికూలతలు, సవాళ్ల సమయంలో భారత్ స్వావలంబన ద్వారా తన శక్తిసామర్థ్యాలను మరింతగా సంతరించుకోవాల్సిన తరుణమిది. మేడిన్ ఇండియా ఉత్పత్తులను ప్రోత్సహించండి. జీఎస్టీ రేట్లు భారీగా తగ్గిన చక్కటి తరుణంలో స్వదేశీ వస్తువుల గొప్పతనాన్ని జనాన్ని తెలిసేలా చేయండి. ముఖ్యంగా నవరాత్రి, దీపావళి వంటి పండుగల సీజన్‌లో మీమీ నియోజకవర్గాల్లో ప్రజలతో, వ్యాపారులతో సమావేశాలు ఏర్పాటుచేసి తగ్గిన జీఎస్టీ రేట్ల ప్రయోజనాలను వివరించండి"అని మోదీ అన్నారు. మోదీ ప్రసంగ వివరాలను తర్వాత కేంద్ర మంత్రి కిరెణ్ రిజిజు మీడియాకు వివరించారు. అమెరికా 50 శాతం టారిఫ్ భారం మోపిన వేళ మోదీ స్వదేశీ వస్తువుల ప్రాశస్త్యాన్ని ప్రస్తావించడం గమనార్హం. "భారత్ శక్తివంతంగా ఎదిగే క్రమంలో సవాళ్లు ఎదురవడం సాధారణం. అయినాసరే అభివృద్ధి చెందిన దేశంగా భారత్ అవతరించే క్రమంలో ఇలాటి సవాళ్లను ఎదుర్కొంటూ ఆత్మనిర్భర్‌ను సాధించాలి. సొంత నియోజకవర్గాల్లో దేశీయ ఉత్పత్తుల ప్రచారాన్ని మీరే నాయకులుగా ముందుండి నడపాలి. గతంలో భారత్‌లో జపాన్ తయారీ వస్తువుల వినియోగం అధికంగా ఉండేది. అలాంటి భారత్‌లో ఇప్పుడు దేశీయోత్పత్తులను అధికంగా ఉపయోగించగల్గుతున్నామని గర్వపడేలా మనం చేయాలి. మీరు పాల్గొనే ప్రతి కార్యక్రమంలో స్వదేశీ ఉత్పత్తులు కనిపించాలి. ఉపయోగించాలి"అని ఎంపీలకు మోదీ సూచించారు. "జీఎస్‌టీ శ్లాబుల తొలగింపు అనేది ప్రజల్లో పెను సంచలనంగా మారింది. ప్రజలతో 'స్వదేశీ మేళాలు', వ్యాపారులతో 'వ్యాపారీ సమ్మేళన్'లు నిర్వహించండి. గాల్లో తుపాను చెలరేగినాసరే మనం వాహన టైరులో మళ్లీ గాలి కొట్టాల్సిందే. అలాగే దేశీయంగా 'స్వదేశీ వాతావరణం'ఉన్నాసరే మన మళ్లీ విడిగా మన వంతు తోడ్పాటు అందించాల్సిందే"అని అన్నారు.

**ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో జాగ్రత్త**

"ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటేసేటప్పుడు ఎంపీలు జాగ్రత్త వహించండి. తప్పులు దొర్లకుండా ఓటేయండి. పార్లమెంట్ సభ్యులే ఓటింగ్‌లో తప్పులు చేస్తే ప్రజలకు తప్పుడు సందేశం వెళ్తుంది. మన అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ దేశవ్యాప్తంగా అన్ని వర్గాల్లో ఉత్తమ అభ్యర్థిగా పేరుతెచ్చుకున్నారు. ఆయన ఉపరాష్ట్రపతిగా చక్కటి సేవలు అందిస్తారని ప్రజలు ఆశిస్తున్నారు. తన పాలనాదక్షతతో ఆయ ఉపరాష్ట్రపతి పదవికి వన్నె తేగలరని నేనూ విశ్వసిస్తున్నా"అని అన్నారు. ఇటీవల పార్లమెంట్‌లో ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు ఆమోదం పొందం వెనుక అధికార కూటమి ఎంపీల కృషిదాగి ఉందని మోదీ ప్రశంసించారు.

### ఆ రెండు శాఖల్లోనే
# ఆదాయం పెరిగిందా!

సచివాలయంలో ఆదాయ వనరుల సమీకరణపై ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. ఈ సమావేశంలో మంత్రులు ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావులు పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ భారీ సాగునీటి ప్రాజెక్టుల్లో పూడికతీత పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. తద్వారా ప్రాజెక్టుల్లో నీటి నిలువ సామర్థ్యం పెరుగుతుందని, ఇసుక ద్వారా రాష్ట్రానికి ఆదాయం సమకూరుతుందని అన్నారు. పైలట్ ప్రాజెక్టు కింద ఓ ప్రాజెక్టులో పూడికతీతను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. అదే విధంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఇసుక తవ్వకం పనులను గిరిజన ఏజెన్సీల ద్వారానే నిర్వహించాలని, వారికి యంత్ర సామగ్రి అందుబాటులో ఉండదు కనుక, ఐటీడీఏల్లోని ఇంజనీరింగ్ విభాగం ద్వారా సమకూర్చాలని సూచించారు. ఔటర్ రింగురోడ్డు లోపలి భాగంలో ఉన్న కాలుష్య కారక పరిశ్రమల తరలింపునకు మూడు వారాల్లో విధి విధానాలు రూపొందించాలని ఉపసంఘం అధికారులను ఆదేశించింది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు సందీప్‌కుమార్ సుల్తానియా, వికాస్‌రాజ్, లోకేశ్ కుమార్, శ్రీధర్, శశాంక, రాజీవ్‌గాంధీ హనుమంతు, సురేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఉపాధ్యక్షులుగా 8మందికి ఛాన్స్

### ::: దత్తాత్రేయ కుమార్తెకు కార్యదర్శి పదవి

హైదరాబాద్ : బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు సోమవారం రాష్ట్ర కమిటీని ప్రకటించారు. అందరి ఊహలను పటాపంచలు చేస్తూ రాష్ట్ర కమిటీలో తనదైన ముద్ర వేసుకున్నారు. కొత్త కమిటీలో ఉపాధ్యక్షులుగా డాక్టర్ బూర నర్సయ్య గౌడ్, డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు యాదవ్, బండారి శాంతి కుమార్, ఎం. జయశ్రీ, కొల్లి మాధవి, డాక్టర్ జె. గోపి (కళ్యాణ్ నాయక్), రఘునాథ్ రావు, బండ కార్తిక రెడ్డిలకు చోటు ద క్కింది. ప్రధాన కార్యదర్శులుగా డాక్టర్ ఎన్. గౌతం రావు, టి. వీరేందర్ గౌడ్, వేముల అశోక్‌లను నియమించారు. కార్యదర్శులుగా డా. ఒ. శ్రీనివాస్ రెడ్డి, కొప్పు భాష, భరత్ పర్షాద్, బండారు విజయలక్ష్మి, స్రవంతిరెడ్డి, కరణం పరిణిత, బద్దం మహిపాల్ రెడ్డి, డాక్టర్ తూటుపల్లి రవి కుమార్, కోశాధికారిగా దేవికి వాసుదేవ్, సంయుక్త కోశాధికారిగా విజయ్ సురాన జైన్, ముఖ్య అధికార ప్రతినిధిగా ఎన్‌వి సుభాష్‌ను నియమించారు.మహిళా మోర్చా అధ్యక్షురాలిగా డాక్టర్ మేకల శిల్పారెడ్డిని నియమించారు. యువ మోర్చా అధ్యక్షునిగా గణేష్ కుండె, కిసాన్ మోర్చా అధ్యక్షునిగా బస్వాపురం లక్ష్మీనర్సయ్య, ఎస్‌సి మోర్చా అధ్యక్షునిగా క్రాంతి కిరణ్, ఎస్‌టి మోర్చా అధ్యక్షునిగా నేనావత్ రవి నాయక్, ఒబిసి మోర్చా అధ్యక్షునిగా గంధమల్ల ఆనంద్ గౌడ్, మైనారిటీ మోర్చా అధ్యక్షునిగా సర్దార్ జగ్‌మోహన్ సింగ్‌ను నియమించారు. ఇదిలాఉండగా రాంచందర్ రావు తన కార్యవర్గంలో బిజెపి సీనియర్ నాయకుడు, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె బండారు విజయలక్ష్మికి కార్యదర్శిగా అవకాశం కల్పించారు. కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి సూచించిన బండ కార్తిక రెడ్డికి ఉపాధ్యక్షురాలిగా చోటు కల్పించారు. ఇంకా మరి కొందరికీ అవకాశం కల్పించినట్లు సమాచారం. మరో కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచన మేరకు టిడిపి సీనియర్ నాయకుడు, మాజీ హెూం మంత్రి టి. దేవేందర్ గౌడ్ తనయుడు టి. వీరేందర్ గౌడ్‌కు ప్రధాన కార్యదర్శిగా స్థానం కల్పించారు.

# గుర్తింపు కార్డుగా ఆధార్

న్యూఢిల్లీ: బిహార్‌లో ఓటర్ల జాబితా సమగ్ర ప్రత్యేక సవరణ(ఎస్ఐఆర్) అంశంలో ఆధార్ గుర్తింపు కోసం పోరాడుతున్న విపక్ష పార్టీలకు అనుకూలంగా సర్వోన్నత న్యాయస్థానంలో ఉత్తర్వులొచ్చాయి. ఎస్ఐఆర్ ప్రక్రియలో గుర్తింపు కార్డ్‌గా ఆధార్‌నూ పరిగణనలోకి తీసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘానికి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీల సుప్రీంకోర్టు ధర్మాసనం సోమవారం సూచించింది. కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన ధృవీకరణ పత్రాల జాబితాలో 12వ గుర్తింపు డాక్యుమెంట్‌గా ఆధార్‌ను పరిగణించాలని ఈసీని న్యాయస్థానం ఆదేశించింది. "బిహార్ కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓటర్ గుర్తింపు విషయంలో ఆధార్‌నూ అనుమతించండి. అయితే ఆ ఆధార్ అనేది పౌరసత్వ గుర్తింపునకు రుజువుగా భావించాలని మేం చెప్పట్లేదు. ఎస్ఐఆర్‌లో ఇకపై ఆధార్‌ను సైతం అంగీకరిస్తున్నట్లు స్పష్టంగా పేర్కొంటూ రాష్ట్ర ఎన్నికల అధికారులకు మీరు అవసరమైన ఆదేశాలను జారీచేయండి. మా ఆదేశాలను సెప్టెంబర్ 9వ తేదీలోపు అమలుచేయండి"అని ధర్మాసనం ఈసీని ఆదేశించింది. "అక్రమ వలసదారుల పేర్లు ఓటర్ల జాబితాలో కలపాలని ఎవరూ కోరుకోరు. కేవలం నిజమైన భారతీయ పౌరులను మాత్రమే ఓటు వేసేందుకు అనుమతించాలి. తప్పుడు డాక్యుమెంట్లను సమర్పించిన వారిని గుర్తించి ఓటర్ల జాబితా నుంచి తొలగించాలి"అని కోర్టు వ్యాఖ్యానించింది. ఓటర్ల ఆధార్ కార్డ్‌ను ఎందుకు ఆమోదించట్లేదో సంజాయిషీ ఇవ్వాలని గతంలో ఆదేశించిన నేపథ్యంలో ఈసీ ఇచ్చిన వివరణను కోర్టు సోమవారం ఆలకించింది. ఈ సందర్భంగా ఈసీ తరఫున సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేది వాదించారు. "ముసాయిదా జాబితాలోని 7.24 కోట్ల మంది ఓటర్లలో 99.6 శాతం మంది తమ పేర్లు తుది ఓటర్ల జాబితాలో చేర్చాలంటూ సంబంధిత డాక్యుమెంట్లను ఇప్పటికే సమర్పించారు. ఇక 12వ ధృవీకరణ పత్రంగా ఆధార్‌ను అనుమతించాలంటూ పలువురు పిటిషన్లు ఇచ్చారు. అయితే ఇందులో ఆధార్‌ను ఒక రుజువుగా అంగీకరిస్తామని ఈసీ గతంలోనే పేర్కొంది. అయినాసరే ఆధార్‌ను కచ్చితంగా 12వ ధ్రువీకరణ పత్రంగా చేర్చాలని కోరడంలో అర్థంలేదు"అని ఆయన వాదించారు. దీంతో ధర్మాసనం జోక్యంచేసుకుంది. "ప్రజాప్రతినిధుల చట్టం%-%1950లోని 23(4) సెక్షన్, ఆధార్ చట్టం%-%2016లోని నియమ,నిబంధనల ప్రకారమే ఓటరు గుర్తింపు కోసం ఆధార్‌ను పరిగణించవచ్చని నిర్ధారించాం. అయితే ఆధార్ అనేది పౌరసత్వాన్ని రుజువుచేయబోదు"అని ధర్మాసనం స్పష్టంచేసింది.

# 42% రిజర్వేషన్లు ఇచ్చాకే 'స్థానికం'

పీసీసీ చీఫ్ చేసే ప్రతి పనికీ సీఎం రేవంత్‌తోపాటు మంత్రివర్గమతా అండగా ఉంటుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యంగా నేతలంతా కలిసి పనిచేయాలన్నారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరి సమాచారం తమ వద్ద ఉందని.. అందరికీ ఏదో ఒక రూపంలో న్యాయం జరుగుతుందని భట్టి చెప్పారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు నచ్చి ప్రభుత్వ సంక్షేమ పథకాలపట్ల ఆకర్షితులై గ్రామ, మండల స్థాయి నుంచి వస్తున్న వివిధ పార్టీల నేతలను ఉద్యమంలాగా పార్టీలోకి ఆహ్వానించాలని కోరారు. ప్రభుత్వ పథకాలన్నింటినీ ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను పార్టీ నేతలు, కార్యకర్తలు తీసుకోవాలని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ సూచించారు. 2029లో రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని.. రాష్ట్రంలో వచ్చే ఎన్నికల నాటికి బీఆర్ఎస్ ఖతమై రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ మరోసారి అధికారంలోకి వస్తుందని జోస్యం చెప్పారు.

# సత్వరమే
# తుమ్మిడిహెట్టికి డీపీఆర్

హైదరాబాద్: ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రాణహిత%-% చేవెళ్ల ప్రాజెక్టులో భాగంగా తుమ్మిడిహెట్టి వద్ద బరాజ్ నిర్మాణానికి సత్వరమే సవివర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) సిద్ధం చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రాణహిత%-%చేవెళ్ల ప్రాజెక్టును గత ప్రభుత్వం రీఇంజనీరింగ్ పేరుతో కాళేశ్వరం, వార్ధా ప్రాజెక్టులుగా విభజించగా, వార్ధా ప్రాజెక్టును పక్కనపెట్టి తుమ్మిడిహెట్టి బరాజ్ నిర్మించాలనే అంశంపై త్వరలో రాష్ట్ర మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. నీటిపారుదల శాఖపై సోమవారం ఆయన జలసౌధలో ఉన్నతస్థాయిలో సమీక్షించారు.

**డిసెంబర్‌లోగా ఫలితాలు కనిపించాలి**

నిర్మాణంలోని సాగునీటి ప్రాజెక్టుల పనులను వేగిరం చేయాలని మంత్రి ఉత్తమ్ ఆదేశించారు. డిసెంబర్‌తో కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకునే నాటికి గుర్తించదగని ఫలితాలను ప్రజలకు అందించాలని స్పష్టం చేశారు. ' సమ్మక్కసాగర్ ప్రాజెక్టుకు నీటి కేటాయింపులతోపాటు టెక్నికల్ అడ్వైయిజరీ కమిటీ (టీఏసీ) క్లియరెన్స్‌కు ఈ నెల 23న కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ) నిర్వహించను న్న సమావేశానికి సర్వం సిద్ధం కావాలని సూచించారు. సమ్మక్కసాగర్‌తో ఛత్తీస్‌గఢ్‌లో ఏర్పడనున్న ముంపుపై ఇ ప్పటికే అధ్యయన నివేదిక అందిన నేపథ్యంలో ఆ రాష్ట్రం నుంచి సత్వరమే ఎన్ఓసీ సాధించాలని సూచించారు. ' సీతమ్మసాగర్, మోడికుంటవాగు ప్రాజెక్టులతోపాటు చనాకా%-%కొరాటా, చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుల డిస్ట్రిబ్యూటరీ వ్య వస్థలకు ప్రధానమంత్రి కృషి సించాయి యోజన (పీఎంకేఎస్‌వై) కింద కేంద్ర నిధులకు దరఖాస్తు చేసుకోవడానికి అవసరమైన ఇన్వెస్ట్‌మెంట్ క్లియరెన్స్‌ల ను వారం రోజుల్లోగా సీడబ్ల్యూసీ నుంచి పొందాలని ఆదేశించారు. ' ఏపీ, తెలంగాణ మధ్య కృష్ణా జలాల పున:పంపిణీ అంశంపై కృష్ణా ట్రిబ్యునల్%-%2 ఎదుట ఈ నెల 23-25 తేదీల్లో రాష్ట్రం తరఫున వినిపించనున్న తుది వాదనలకు తాను స్వయంగా హాజరవుతానని, సమయం లభిస్తే సీఎం రేవంత్ సైతం హాజరవుతారని తెలిపారు. ఇందుకు సంబంధించి సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సీఎస్ వైద్యనాథన్‌తో మరోసారి సమావేశమై చర్చిస్తామన్నారు.



## భూపతిపూర్ ఉన్నత పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 8డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, భూపతిపూర్, మండలం రాయికల్ నందు ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ రోజు గొప్పతనాన్ని గురించి విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రశంగించారు. అనంతరం ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులను గౌరవ ప్రధానోపాధ్యాయురాలు ఉమ్మెంతుల వెంకటరమణి గారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బొల్లె చిన్నయ్య, తోట శంకరయ్య, ఎండీ సహాభాజ్ హుస్సేన్, పులిశెట్టి సంజయకుమార్, ఖమారుద్దీన్, తాటిపెల్లి వేణుగోపాల్, కూరగాయల సురేష్, కోలా రాజగోపాల్, గాలి పుష్పలత, పల్లెం భవాని, పోచంపల్లి సరోజన, చింత శైలజ, భైర్నెని వంశీధర్ రావు, రాజేష్ లు ఘన సన్మానం పొందారు.



## రాయికల్ బీజేపీ మండల శాఖ ప్రధాన కార్యదర్శిగా ఏనుగు రవీందర్ రెడ్డి నియామకం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 8 : భారతీయ జనతా పార్టీ రాయికల్ మండల శాఖ అధ్యక్షులు శ్రీ ఆకుల మహేష్ అధ్యక్షతన బిజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు శ్రీ రాచకొండ యాదగిరి బాబు ఆదేశాల మేరకు రాయికల్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి గా ఏనుగు రవీందర్ రెడ్డి ని నియమించడం జరిగింది. ఈ నియామకం తక్షనమే అమలులోకి వస్తుందని రాయికల్ మండల బి జే పీ అధ్యక్షులు ఆకుల మహేష్ ప్రకటించడం జరిగింది.

## అక్షరాస్యత అనేది కేవలం చదవడం, రాయడం మాత్రమే కాదు.!

### అది ప్రజలకు గౌరవాన్ని, అవకాశాలను ఇచ్చే ఒక సమున్నత వేదిక.!

### స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సెప్టెంబర్ 8ని అక్షరాస్యతా దినోత్సవంగా ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా అక్షరాస్యత యొక్క ప్రాముఖ్యత, మానవ హక్కులు, న్యాయమైన సమాజాలు మరియు వ్యక్తుల సాధికారత గురించి ప్రజలకు అవగాహన కల్పించడం ఈ రోజు లక్ష్యం. అక్షరాస్యత కేవలం చదవడం, రాయడం మాత్రమే కాదని, అజ్ఞానాన్ని తొలగించి, జ్ఞానాన్ని అందించే ఒక మార్గమని, ఇది గౌరవం, అవకాశాలు, మరియు మంచి భవిష్యత్తుకు మార్గం అని ఈ రోజు గుర్తు చేస్తుంది అని అన్నారు స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్వ్యక్తులు సమాచారం తెలుసుకుని, మంచి నిర్ణయాలు తీసుకోవడానికి, అడ్డంకులను తొలగించుకోవడానికి అక్షరాస్యత సహాయపడుతుంది అని అన్నారు



## వాంబే కాలనీ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో వినాయకునికి ఘనంగా పూజలు..

వార్త మిర్రర్ రంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 08 : ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ వాంబే కాలనీలో హస్తినాపురం బిఆర్ఎస్ నాయకులు సంగిపేట్ నరేష్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద వినాయకునికి ఘనంగా పూజలు నిర్వహించి తదనంతరం బాంబే కాలనీ నందనవనం కాలనీ పురవీధుల గుండా వినాయక ఊరేగింపు డీజే పాటలతో కాలనీవాసులంతా నృత్యాలు చేసి నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో వాంబే కాలనీ నాయకులు సంగిపేట్ నరేష్ కుమార్ విష్ణుగౌడ్ చిరంజీవి యాదయ్య సోమేష్ బడేమియా సతీష్ దొడ్డ రాధ భవాని సునీత తదితరులు పాల్గొన్నారు

## మొగుదాల యాదగిరి గౌడ్ త్వరగా కోలుకోవాలి -స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్

### ఆధైర్య పడవద్దు స్ఫూర్తి ఫౌండేషన్ అండగా ఉంటుంది.



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం వాస్తవ్యులు ప్రముఖ వ్యాపారవేత్త మోగుదల యాదగిరి గౌడ్ అనారోగ్యంతో నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న మిత్రుడు మోగుదాల యాదగిరి గౌడ్ త్వరగా కోలుకోవాలని తెలిపారు. వారికి స్ఫూర్తి ఫౌండేషన్ నుంచి 5000/ రూపాయలు ఆర్థిక సాయం అందించారు. నారాయణపురం మండల కేంద్రంలో భవన నిర్మాణంలో మెటీరియల్ సప్లైలో ఎంతో కీలకంగా పనిచేసిన వ్యక్తి, నారాయణపురం అభివృద్ధిలో సిసి రోడ్ల నిర్మాణంలో పలు భవన నిర్మాణాల్లో తను అందించిన సేవలను గుర్తు చేస్తూ గ్రామ ప్రజలతో స్నేహపూర్వకంగా మెదులుతూ వ్యాపారంలో వేరు సంపాదించిన యాదగిరి గౌడ్ త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాను అని తెలిపారు స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్, కుటుంబ సభ్యులు ఆందోళన ఆధైర్య పడవద్దని స్ఫూర్తి ఫౌండేషన్ అండగా ఉంటుందని తెలిపారు

### తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం

## ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ రక్తదాన శిబిరం సేవలు అర్షనీయం!

### ఎన్ ఎస్ ఎస్ ఫౌండేషన్ యాదాద్రి జిల్లా ప్రతినిధి గోల్లూరి గణేష్ సాగర్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : వరంగల్ హనుమకొండ లో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు గత ఎన్నో సంవత్సరాలుగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి వారికి రక్తదానాన్ని అందిస్తున్న ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ యాదాద్రి జిల్లా ప్రతినిధి గోల్లూరి గణేష్ సాగర్. ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలే కాక నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ, నిరుపేదలకు విద్యా అవకాశాలు కల్పిస్తూ ఇలా పలు సేవా కార్యక్రమాలు రెండు తెలుగు రాష్ట్రాల్లో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ సేవలను కొనసాగించడం అర్షనీయమని అన్నారు. ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ సేవలను యాదాద్రి భువనగిరి జిల్లాకు నా ఆధ్వర్యంలో జిల్లా ప్రజలకు ఫౌండేషన్ సేవలను అందిస్తానని తెలిపారు ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి గొల్లూరి గణేష్ సాగర్

## దామరచర్ల బాలురుల గురుకులంలో పరిస్థితి అధ్వాన్నం

### : హెచ్ఆర్పిడబ్లు ఆర్గనైజేషన్ బాధ్యులు



మిర్యాలగూడ , సెప్టెంబర్ 8:– (వార్త మిర్రర్) దామరచర్లలోని గురుకుల భాలురుల పాఠశాల ఒక పేరెంట్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కొన్ని చిన్న చిన్న లోపాలు అక్కడ కనిపించినవి, ముఖ్యంగా మినరల్ వాటర్ ప్లాంట్ ప్లాస్టిక్ ట్యాంక్ అడుగున నాచు పాకుడు జమాయి ఉందని వాస్తవాలను చెకింగ్ కి దృష్టి సారించాలాన్నారు. వాటర్ తాగడం వలన పిల్లల ఇమ్యూనిటీ పవర్ తక్కువగా ఉన్నందున వైరల్ ఫీవర్, టైఫాయిడ్, మలేరియా, డబల్ టైఫాయిడ్ లాంటి విష జ్వరాలు వచ్చి పిల్లలు చాలామంది హాస్పటల్ల పాలు అవుతున్నారని ఒక పేరెంటు ఫిర్యాదు చేయడంతో పేరెంట్స్ తో సహా వెళ్ల ప్రిన్సిపాల్ ని అడిగితే అంతా బాగానే ఉంది చెకింగ్ కి వచ్చి రాసుకొని వెళ్ళినారని చెప్తున్నారు. ప్లే గ్రౌండ్ లో మొత్తం నీరు నిలిచి దోమలు చేరి చాలా భయంకరంగా తయారయిందని సందర్శించి పరిశీలించాలని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ వెల్ఫేర్ వెరీ నైస్ ఆర్గనైజేషన్ స్టేట్ జాయింట్ సెక్రటరీ మహమ్మద్ నాజర్ అలీమిర్జ స్టూడెంట్ వింగ్ జిల్లా ప్రెసిడెంట్ షేక్ నజీర్ పేరెంట్ మాలోతు హనుమ ప్రిన్సిపాల్ టీచర్లు పాల్గొన్నారు

## శ్రీనివాస్ నగర్ కేజీబీవీ విద్యార్థుల అస్తవ్యస్త పరిస్థితులపై ఎస్ఎఫ్ఐ జిల్లా కలెక్టర్కు వినతిపత్రం



మిర్యాలగూడ, సెప్టెంబర్ 8:–( వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ లో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం అస్తవ్యస్థ పరిస్థితి పై ఎస్ఎఫ్ఐ నాయకులు సోమవారం జిల్లా కలెక్టర్ ఇలా. త్రిపాఠీకి ఫిర్యాదు చేశారు. మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ లో ఉన్న మాడ్గులపల్లి కస్తూర్బా గాంధీ విద్యార్థినిలకు ఉదయం 8 గంటలకు పెట్టాల్సిన టిఫిను 10 45 నిమిషాలకు పెట్టడం జరిగిందని తెలిపారు. నల్గొండ జిల్లాలో జిల్లా కలెక్టర్ ఇప్పటికీ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో స్పెషల్ డ్రైవ్ చేస్తూ ఎప్పటికప్పుడు సందర్శిస్తున్న ఎస్ఓల తీరు ఏమాత్రం మారడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. మాడ్గులపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులకు ప్రభుత్వ అందించే మెనూ ప్రకారం భోజనం అందించకుండా 9వ, పదో తరగతి విద్యార్థులతో చపాతీలు చేయించడం జరుగుతుందని ప్రభుత్వం నుంచి అందించే మెనూ ఏ మాత్రం అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఓ రెగ్యులర్గా పాఠశాలలకు రాకపోవడం వచ్చి సంతకం పెట్టి డీఈఓ ఆఫీస్ లో మీటింగ్ ఉందని చెప్పి వెళ్తున్నట్టు పరిస్థితి. శ్రీనివాస్ నగర్ లో ఉన్న మాడ్గుగులపల్లి కస్తూర్బ గాంధీ బాలికల విద్యాలయంలో ఎస్ఓ విద్యార్థీనీలకు నాణ్యమైన భోజనం అందించకుండా విద్యార్థుల పెట్టాల్సిన మటన్, చికెన్, గుడ్లు, పండ్లు , స్నాక్స్ టెండర్ల వాళ్లు అందించడంలో తీవ్ర నిర్లక్ష్యం జరుగుతుందని తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి టెండర్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విద్యార్థులకు చేరవలసిన అన్ని వస్తువులను సకాలంలో చేరే విధంగా చూడాలని, విద్యార్థులకు సమయానికి టిఫిన్ పెట్టని వర్కర్లపై కనీసం పర్యవేక్షించని ఎస్ఓపై తక్షణం చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు.రెండు రోజుల కిందట విద్యాలయంలో ఇద్దరు వర్కర్ల మధ్య తీవ్ర తగాద జరిగి విద్యార్థుల ముందే ఇష్టానుసారం బూతులు మాట్లాడుకుంటున్నా అక్కడే ఉన్న ఎస్ఓ ఏమాత్రం పట్టించుకోకుండా నాకేమీ తెలియదన్నట్టు వ్యవహరించడం దుర్మార్గమన్నారు. తక్షణమే విద్యాశాఖ అధికారులు సమగ్ర విచారణ జరిపి జిల్లా కలెక్టర్ కు నివేదిక అందించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమంపటి శంకర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కె సైదానాయక్, కిరణ్, సభ్యులు వీరన్న రమేష్ పాల్గొన్నారు

## మిర్యాలగూడలో మరో సైబర్ మోసం

### మూడు రోజులు యాతన పడ్డ రిటైర్డ్ ఉద్యోగి

### ఎస్పీని ఆశ్రయించడంతో వెలుగులోకి సైబర్ మోసం



మిర్యాలగూడ , సెప్టెంబర్ 8:–( వార్త మిర్రర్) : మిర్యాలగూడ పట్టణానికి చెందిన ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగికి 5 రోజుల క్రితం వాట్సాప్ కాల్ చేసి మీపై పోక్సో కింద కేసు నమోదయిందని, అంతర్జాతీయ క్రిమినల్స్ తో సంబంధం ఉందని నమ్మించి బెదిరించాడు. ఇంట్లో నుంచి బయటకు వెళ్లవద్దని, ఈ విషయం ఎవరికి చెప్పవద్దని 3 రోజుల పాటు ఇంట్లోనే ఉంచి వాట్సాప్ వీడియో కాల్లో ఆధారాలు చూపించి నమ్మబలికాడు. కేసు నమోదైన కాపీని చూపించడంతోపాటు బెంగుళూరు నగరం గాంధీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫేక్ ఉన్నతాధికారి ద్వారా వీడియో కాల్ ద్వారా మాట్లాడించారు. అదంతా చూసిన బాధితుడు కేసుతో సంబంధం లేకపోయిన తాను కేసులో ఇరుక్కున్నానని ఆలోచనకు వెళ్లాడు. చివరికి సుప్రీంకోర్టులో కేసు నడుస్తుందని దాని ఆర్డర్ చూపించి ఆ కోర్టు ద్వారానే బెయిల్ ఇప్పించానని, దీనికి గాను రూ.30,70,719 చెల్లించాలని అది కూడ ఆర్టీజీఎస్ చేయాలని సూచించాడు. అంత డబ్బులు లేవని ఏ తప్పు చేయలేదని ప్రాధేయపడినా వదలలేదు. చివరికి రూ.20 లక్షలు చెల్లించి మిగతావి నేను చెల్లిస్తానని నమ్మబలికి 3 రోజులు ఇంట్లోనే ఉంచి మానసికంగా వేదించాడు. మూడు రోజుల పాటు ఇంట్లోనే ఉండి సైబర్ మోసగాడి వలలో పడి చివరికి డబ్బులు చెల్లించే ప్రయత్నం చేయగా బాధితుడు ఓ మాజీ ఎమ్మెల్యేను ఆశ్రయించారు. దీంతో మాజీ ఎమ్మెల్యే సహకారంతో జిల్లా ఎస్పీని ఆశ్రయించడంతో సైబర్ నేరమని తేలడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఈ విషయం డీఎస్పీ కె. రాజ్ శేఖర్ రాజు దృష్టికి తీసుకో వెళ్లగా వాస్తవమేనని అన్నారు.

## ఇక విమాన చార్జీలకు రెక్కలు..

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8: విమాన చార్జీలు భారీగా పెరగనున్నాయి. టికెట్ ధరపై ఒక్కసారిగా వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) భారం 50 శాతం పెరగబోతున్నది మరి. ఈ నెల 22 నుంచి ఎకానమీ మినహా మిగతా తరగతుల విమాన టికెట్లపై జీఎస్టీ 18 శాతం పడబోతున్నది. ప్రస్తుతం ఇది 12 శాతంగానే ఉండటం గమనార్హం. దీంతో ఇక ప్రీమియం ఎకానమీ, బిజినెస్ క్లాస్ ప్రయాణికులు 6 శాతం పన్నును అదనంగా చెల్లించాల్సిన పరిస్థితులు ఏర్పడబోతున్నాయి. ఈ నెల 3న జరిగిన జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో 4 స్లాబుల పన్ను విధానం స్థానంలో 2 స్లాబులనే సిఫార్సు చేసిన విషయం తెలిసిందే. 12, 28 శాతం స్లాబులను తొలగించి.. 5, 18 శాతం స్లాబులనే కొనసాగించాలని తీర్మానించినట్టు సమావేశం అనంతరం జీఎస్టీ కౌన్సిల్ చైర్పర్సన్, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. అలాగే ఆరోగ్యానికి హానికరమైనవి, లగ్జరీ వస్తూత్పత్తులు, సేవలపై గరిష్ఠంగా 40 శాతం పన్నును నిర్ణయించినట్టు చెప్పారు. ఆయా వస్తూత్పత్తులు, సేవలపై కొత్త స్లాబుల ప్రకారం మారిన రేట్లు ఈ నెల 22 నుంచి అమల్లోకి వస్తాయని ప్రకటించారు.

**ఇదీ సంగతి..**

ఉదాహరణకు.. ఈ నెల 24న ప్రయాణించేందుకు, ఈ నెల 4నే మీరు ఓ బిజినెస్ క్లాస్ విమాన సీటును బుక్ చేసుకున్నారు. అప్పుడు మీ టికెట్ ధరపై 12 శాతం జీఎస్టీనే చెల్లించారు. అయితే ఇదే టికెట్ను ఈ నెల 23న బుక్ చేసుకుంటే టికెట్ ధరపై 18 శాతం జీఎస్టీ చెల్లించాల్సి వస్తుంది. చార్టర్డ్ అకౌంటెంట్లు దీప్ కొరాడియా, మానస్ చుగ్, అంకిత్ జోషి మాట్లాడుతూ.. 'జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 14 ప్రకారం పన్ను రేట్లు మారక ముందు ఇన్వాయిస్, పేమెంట్ జరిగితే.. ఆ పన్ను రేట్లు మారిన తర్వాత సదరు సేవలు పొందినా పాత ధరలే వర్తిస్తాయి' అంటున్నారు.

**క్యాన్సిల్ చేసుకుంటే..**

జీఎస్టీ రేట్లు మారకముందు టికెట్ బుక్ చేసుకుని, రేట్లు పెరిగిన తర్వాత ఒకవేళ ఆ టికెట్ను క్యాన్సిల్ చేసుకుంటే సదరు విమానయాన సంస్థ అప్పుడు చెల్లించిన ధర (12 శాతం జీఎస్టీ)నే రిఫండ్ చేస్తుంది. మారిన 18 శాతం రేటుతో చెల్లించదని చార్టర్డ్ అకౌంటెంట్ దీప్ కొరాడియా తెలిపారు. అయితే ఆ విమానయాన సంస్థ అనుసరించే క్యాన్సిలేషన్ చార్జీలు




వర్తించే వీలున్నది. అంతేగానీ క్యాన్సిల్ చేసుకున్న టికెట్పై గతంలో వసూలు చేసిన జీఎస్టీని తిరిగి రిఫండ్ చేయవద్దని జీఎస్టీ చట్టంలో లేదని కొరాడియా చెప్పారు. కాబట్టి ఏదైనా కారణం చేత టిక్కెట్ను క్యాన్సిల్ చేసుకుంటే.. చెల్లించిన జీఎస్టీ సహా ఆ టిక్కెట్ ధరను విమానయాన కంపెనీ తప్పక ఇచ్చి తీరుతుందన్నారు.

**విమానయాన రంగానికి దెబ్బ**

జీఎస్టీ పెరుగుదల విమానయాన రంగానికి పెద్ద దెబ్బేనని పరిశ్రమ వర్గాలు, నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కరోనాతో తీవ్రంగా నష్టపోయిన ఏవియేషన్ ఇండస్ట్రీ.. గత కొంతకాలం నుంచే తిరిగి కోలుకుంటున్నదని వారంతా గుర్తుచేస్తున్నారు. అయితే జీఎస్టీ పెంపుతో టిక్కెట్ ధరలు పెరుగుతాయని దీంతో ప్రయాణీకుల సంఖ్య పడిపోవచ్చన్న ఆందోళనల్ని వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ ప్రయాణీకులపై ఆ భారం పడకుండా చూస్తే.. కంపెనీలకు నష్టమని పేర్కొంటున్నారు. ఏదైనా ఈ నిర్ణయం విమానయాన రంగం వృద్ధికి ఇబ్బందేనని చెప్తున్నారు. ఇక ఇప్పటికే పలు అంతర్జాతీయ సంస్థలూ జీఎస్టీ పెంపును విమర్శించిన విషయం తెలిసిందే.